## విద్యా కార్యకలాపాలు:

సరదాగా ఉందాం రండి. RMNH దక్షిణ భారతదేశం మంతటా విద్యా కార్యకలాపాలను నిరంతరం నిర్వహిస్తుంది. గ్యాలరీకి తీసుకువెళ్లే రోజువారీ మార్గదర్శక పర్యటనలు, రెగ్యులర్ ఫిల్మ్‌షోలు, ఆడియో-విజువల్ ప్రజంటేషన్లు, వివిధ రకాల కార్యకలాపాలు, పోటీలు, బడిపిల్లలకు ప్రకృతి శిబిరాలు, వికలాంగుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు మరియు ఉపాధ్యాయ శిక్షణా కార్యశిబిరాలు వంటి వెన్నిటినో మ్యూజియం నిర్వహిస్తుంది. అంతే కాదు. ప్రకృతి చిత్రణ, అనిమల్ మోడలింగ్ వంటి సృజనాత్మక కార్యకలాపాలను ప్రాకృతిక స్థలాలు, వారసత్వ ప్రదేశాల వంటి వాటిని దర్శించడం, సెమినార్లు, వర్క్షాపులు ఇంకా చాలా ......

## తాత్కాలిక ప్రదర్శనలు:

మార్పు అనివార్యం. మరియు మేము సమకాలికంగా ఆసక్తి కలిగించే అనేక అంశాల గురించిన తాత్కాలిక ప్రదర్శనలతో ఎగ్జిబిషన్ హాలులో క్రమమైన వ్యవధిలో విషయాలను మారుస్తూ ఉంటాము. తర్వాత వచ్చే విషయం మీ ఆసక్తికి సంబంధించినది కావచ్చు.







## క్యాంపస్:

ఆకుపచ్చని చెట్లతో కప్పబడి ఉంది. మ్యూజియం చుట్టూ ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఒక చిన్న జీవవైవిధ్య ప్రదర్శనలాగా పరచుకుని ఉంది. TFL ఔషధీయ మొక్కల వనం, శిల్పాల వనం, నక్షత్రవనం, రాశివనం ఇంకా మీ సందర్శనకోసం ఏర్పాటుచేసిన సౌకర్యాలతో అన్నిటినీ చూస్తూ హాయిగా గడపండి. పచ్చని చెట్ల మధ్య నడవండి. పక్కనే ఉన్న కారంజీ సరస్సు నుండి వలస పక్షులు ఆకాశంలోకి ఎగరడాన్ని చూడండి.

### గ్యాలరీ సమయాలు:

ఉదయం ౧౦ గం. నుంచి సాయంత్రం ౬ గం. దాకా.

సోమవారం మరియు జాతీయ సెలవుదినాలు మినహా మిగతా అన్ని రోజులూ తెరిచే ఉంటుంది

**ప్రవేశం ఉచితం**


**ప్రాకృతిక చరిత్ర ప్రాంతీయ ప్రదర్శనాల, మైసూరు**

ప్రాకృతిక చరిత్ర జాతీయ ప్రదర్శనశాల, కొత్తఢిల్లీకి ప్రాంతీయ కేంద్రం.

(పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం)

సిద్దార్థ నగరా, మైసూరు 570011. ఫోన్ : 0821-2447046


# ప్రాకృతిక చరిత్ర ప్రాంతీయ ప్రదర్శనాల మైసూరు

(పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ)







CELEBRATING 25 1995 - 2020 YEARS

*రేపు ఆకుపచ్చ మరియు...*
*శుభ్రమైన మార్పులో ఒక భాగం...*

www.nmnh.nic.in



సంపన్నభూమి అయిన భారతదేశం, ప్రపంచంలోని విశాల జీవ వైవిధ్యమున్న దేశాలలో ఒకటి. ప్రపంచపు మొత్తం వైశాల్యంలో మనదేశం ౨.౪ శాతం వైశాల్యంతో ఉంది. అయినప్పటికీ కనిపించే ప్రపంచ జీవ వైవిధ్యంలో ౮శాతం ఇక్కడే ఉంది. శతాబ్దాలుగా నెలకొన్న సంస్కృతి, సంప్రదాయాలు వాటి అద్భుతమైన వైవిధ్యం — ఇవన్నీ కలిసి ఈ నేలను సుందరమైన ప్రకృతికి నెలవుగా మార్చాయి.

ఎంతో జీవవైవిధ్యమున్న భారతదేశం, క్రమంగా పచ్చదనాన్ని పోగొట్టుకుంటూ వచ్చింది. దానిని పరిరక్షించుకోవడమనే సంప్రదాయం క్రమేపీ మరుగయింది. పెరుగుతున్న జనాభా ఒకవైపు, అభివృద్ధి పేరిట కలుగుతున్న ఒత్తిడి మరోవైపు దాని రూపాన్ని మార్చేశాయి. తగినట్లు జాగరూకత వహించాల్సిన సమయం వచ్చింది.

మన దేశం యొక్క సమృద్ధ జీవ వైవిధ్యాన్ని ప్రదర్శించడమూ, అనియతంగా పర్యావరణ విద్యను అందించడమూ, అనియతంగా పర్యావరణ విద్యను అందించడమూ అనేవి లక్ష్యాలుగా నేషనల్ మ్యూజియం ఆఫ్ నేచురల్ హిస్టరీ (NMNH), కొత్తఢిల్లీ ఏర్పడింది. ఈ ధ్యేయంతో అందరికీ అందుబాటులో ఉండేలాగా, దేశవ్యాప్తంగా విస్తరించడానికి, RMNHను ౧౯౯౫లో స్థాపించారు. ఇది దక్షిణ ప్రాంతానికి తొలి ప్రాంతీయ కేంద్రం.

## డిస్కవరీ సెంటర్:

నేర్చుకోవడమనేది ఎవరికైనా సరదాగానే ఉంటుంది. డిస్కవరీ సెంటర్ — సందర్శకులకు — ముఖ్యంగా పిల్లలకు, సృజనాత్మక కలాపాలలో మునిగిపోయేలా చేస్తుంది. స్పృశించి, అనుభూతి చెందడానికీ, ఆడుకోడానికి ఈ గ్యాలరీ వినూత్నంగా ఆహ్వానం పలుకుతుంది. ఆ డిస్కవరీ పెట్టెలను తెరవండి ... బొమ్మలను ఎగురవేయండి. . . . పజిల్సు పరిష్కరించండి... ఆ వేదిక మీద ప్రదర్శనను ఇవ్వండి. . . . బరువుతూచే త్రాసు, ఎత్తును కొలిచే స్కేలును ఉపయోగించి ఆరోగ్య కార్డును తయారు చేయండి. ఒక చిన్న ప్రయోగశాలలో 'యువశాస్త్రవేత్తలు' కండి. 'ఇసుక గుంత' త్రవ్వి విలువైన దానిని కనుక్కోండి. . . ఉపయోగకరమైన పుస్తకాల ద్వారా చదవండి. . . . బ్రైడ్ యొక్క తిమింగలం (బాలెనోప్టెరా ఎడెని) 30 అడుగుల పొడవైన అస్థిపంజరాన్ని చూడండి, దాని పరిమాణాన్ని నిర్మాణాన్ని పోల్చి చూడండి.











ప్రస్తుతం NMNHతో భోపాల్, భువనేశ్వర్, సవాయి మాధోపూర్, గ్యాంగ్టక్లలో RMNHలు ఉన్నాయి. ఏ మ్యూజియంలోనైనా RMNH ప్రదర్శనలు ఉంటాయి. మైసూరులోని RMNH లో మూడు శాశ్వతంగా ఉండే ప్రదర్శన గ్యాలరీలు, తాత్కాలిక ప్రదర్శన హాలు, డిస్కవరీ సెంటర్, ఫిల్మ్స్ల కోసం ఆడిటోరియం — వీటితో పాటు ఆరుబయట పచ్చని పరిసరాల మధ్య ప్రదర్శనలు ఉన్నాయి.

## గ్యాలరీ ౧. జీవవైవిధ్యం

జీవశాస్త్రపరంగా సంపన్నమైన పశ్చిమ కనుమలకు సమీపంలో మైసూరు RMNH ఉంది. జీవవైవిధ్యతను గురించి ప్రదర్శించడానికి ప్రాముఖ్యత ఉంది. ఇది గ్యాలరీ యొక్క ప్రధానోద్దేశ్యంగా IVCN ప్రకటించింది. వాటి పరస్పర సంబంధం గురించి, జీవాంశాలను కొనసాగించే పద్ధతుల గురించి ఇది ప్రధానంగా భావిస్తుంది.

ప్రదర్శనలో — ఉష్ణమండల వర్షారణ్యాలు చిత్తడి నేలలు, మడ అడవులు, సముద్ర పర్యావరణ వ్యవస్థల యొక్క రకరకాల పర్యావరణ వ్యవస్థలు ఉన్నాయి.

## గ్యాలరీ ౨: యుగయుగాల జీవితం

లక్షల సంవత్సరాలుగా, వివిధ కాలాలలో సాగిన పరిణామం నేటి స్థితికి చేరుకుంది. ప్రాచీన కాలం నుంచి ఆధునిక మానవుని దాకా సాగిన భౌగోళిక అంశాల గురించిన విషయాలను ఈ గ్యాలరీ సంక్షిప్తంగా ప్రదర్శిస్తుంది. ఇది కాలంలోకి చేసే యాత్ర. ఒకప్పుడు భారతీయ పీఠభూములలో తిరిగిన అసలైన పరిమాణంలో ఉన్న స్టెగోసారస్తో ముఖాముఖి నిలబడండి.

## గ్యాలరీ 3. జీవావరణ శాస్త్రం

ప్రకృతి యొక్క ప్రాముఖ్యత, దాని సున్నితమైన అల్లిక దానిని పరిరక్షించే అవగాహన అనేవి పరస్పర సంబంధమున్నవి. వీటిని అర్థం చేసుకోవడం ద్వారా మాత్రమే పరిరక్షణ సాధించవచ్చు. గిరిజనులు అనుసరించిన సౌహార్ద జీవనశైలి, అక్కడి పర్యావరణ వ్యవస్థలోని సమస్యలు, ఇబ్బందుల అక్కడ మాత్రమే ప్రత్యేకంగా ఉండే వాటి గురించిన అద్భుతాంశాలు ప్రదర్శనలో ఉన్నాయి.